ప్రజాశక్తి
గురువారం 19 అక్టోబర్ 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

నేటి అలంకరణ

ట్రాఫిక్ నరకం

- చక్రబంధంలో నగరం
- కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
- అవస్థలు పడిన ప్రజలు
- చేతులెత్తేసిన పోలీసులు
- ఆర్‌టిసి బస్టాండ్ కిటకిట

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరం బుధవారం సాయంత్రం ట్రాఫిక్ చక్రబంధంలో కూరుకుపోయింది. దీంతో వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లోనే చిక్కుకుపోయారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు (మిగతా 6లో)

బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఉయ్యూరు : కేంద్రంలోని బిజెపి ఫాసిస్ట్ చర్యలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాడుతోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అన్నారు. కృష్ణాజిల్లా ఉయ్యూరులోని నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం సిపిఎం కష్ణాజిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో (మిగతా 6లో)

ఇజ్రాయెల్ దాడులపై నిరసన

పాలస్తీనాపై ఇజ్రాయోల్ దాడులకు వ్యతిరేకంగా ఉయ్యూరులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. 'ఇజ్రాయెల్ దాడులను ఖండించండి' అన్న నినాదంతో ఉయ్యూరు పట్టణ ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేశారు.

సాగునీరిచ్చి పంటలను కాపాడండి : సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు డిమాండ్

(6వ పేజీలో)

ఇంద్రకీలాద్రికి పెరిగిన రద్దీ వార్త 4లో

సిపిఎం మాజీ సర్పంచ్ నరసింహారావుకు నివాళి

రాష్ట్ర, జిల్లా నేతల సంతాపం

పామర్రు : పామర్రు మండలం కురుమద్దాలి గ్రామ పంచాయతీ సిపిఎం మాజీ సర్పంచ్ గుళ్లపల్లి నరసింహారావు మృతికి పలువురు నేతలు సంతాపం తెలిపారు. బుధవారం కురుమద్దాలి గ్రామంలోని తన స్వగృహంలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు గురువారం ఉదయం జరుగుతాయి.

పలువురు నేతల నివాళి

నరసింహారావు మృతికి సిపిఎం పామర్రు మండల కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేసింది. సిపిఎం పామర్రు మండల నాయకులు బరిగెల భీమేశ్వరరావు, ముల్లపూడి వి ల్సన్, వేము పెదబాబు, కె.నాగభూషణం, డి.రఘునాథరావు, ఎర్రగడ్డ శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు పి.మురళీకష్ణారెడ్డి తదితరులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

పేదలకు తరపున పోరాడిన నరసింహారావు
రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మురళీకృష్ణ

నరసింహారావు ఓ ధనిక రైతు కుటుంబంలో జన్మించినా పేదలు, వ్యవసాయ కార్మికులకు అండగా నిలబడి పోరాడారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పిన్నమనేని మురళీకృష్ణ కొనియాడారు. నరసింహారావుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమించారని, తన అక్క, బావ కాంగ్రెస్ పార్టీలో ఉన్నా బంధుత్వాన్ని కూడా వదులుకుని పేదల పక్షాన దృఢంగా నిలబడి పోరాడడం గొప్ప విషయమని అన్నారు. 21 ఏళ్లపాటు (మిగతా 6లో)

ప్రధాన వార్త మెయిన్ పేజీలో

15న బహిరంగ సభను జయప్రదం చేయండి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

వత్సవాయిలో మాట్లాడుతున్న డివి కృష్ణ

ప్రజాశక్తి-వత్సవాయి: వచ్చే నెల 15న విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం చిరుమామిళ్ల హనుమంతరావు అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని గద్దెదించి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. బిజెపి పాలనలో రాష్ట్రాలన్నీ దివాలా తీశాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ సైదులు, ఎన్‌సిహెచ్ శ్రీనివాసరావు, తమ్మినేని రమేష్, కంచర్ల కొండయ్య, రాయల వెంకటి, బి రాము, పెంటి కోటేశ్వరావు, వెంకయ్య, పటేల్, ఏసుపోగు వెంకటరత్నం, రాయల సుదర్శనం, కూరపాటి వెంకటి తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని డివిఆర్ నగర్‌లోని సుందరయ్య భవన్‌లో బుధవారం జగ్గయ్యపేట మండల సిపిఎం సభ్యులు, సానుభూతిపరులతో విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. నాయకులు జుజ్జువరపు వెంకటరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ 15న విజయవాడలో జరిగే బహిరంగ సభకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కేంద్రంలో మోడీకి ఊడిగం చేస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి ఓటమే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, చిరుమామిళ్ల హనుమంతరావు, మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, న్యాయవాదులు కాసరగడ్డ నాగేశ్వరరావు, దాసరి నాగేశ్వరరావు, కె శ్రీనివాసరావు, నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, కోటా కృష్ణ, కే రవికుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారుడు జగన్మోహనరావుకు అవార్డు

ప్రజాశక్తి-వన్‌టౌన్: భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ప్రముఖ చిత్రకారుడు, 'గిరిజన గీతశిల్పి' బొండా జగన్మోహనరావుకు

తాజాగా ప్రతిష్టాత్మక మ్యాన్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అవార్డు-2023 లభించింది. న్యూఢిల్లీకి చెందిన క్రేజీ టేల్స్ సంస్థ బొండా జగన్మోహనరావుకు ఈ అవార్డు అందించింది. అలాగే క్రేజీ టేల్స్ సంస్థ ప్రచురించిన ఇన్‌ఫ్లుయెన్షియల్ ఇండియన్స్ పుస్తకంలో కూడా బొండా జీవిత చరిత్రను ప్రచురించింది. బుధవారం పోస్టు ద్వారా ఈ అవార్డును , పుస్తకాన్ని అందుకున్న బొండా జగన్మోహనరావును నగరానికి చెందిన పలువురు చిత్రకారులు అభినందించారు. నాగరిక సమాజంలోని అనేక సామాజిక అంశాలతో పాటు కొండకోనల్లో నివసించే గిరిజనుల జీవితాలను నాగరిక సమాజానికి పరిచయం చేస్తూ గిరిజనుల జీవితాలపై కూడా వందలాది చిత్రాలను చిత్రించిన బొండా జగన్మోహనరావు ఇప్పటికీ వెయ్యికి పైగా చిత్రాలను గీశారు. ఈ సందర్భంగా బొండా జగన్మోహనరావు మాట్లాడుతు విభిన్న వర్గాలకు చెందిన వారి సామాజిక జీవన విధానాలపై చిత్రాలను గీయడం ద్వారా వారి అభ్యున్నతి కోసం చిత్రకారులు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు తన చిత్రాలకు అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిత్రకళ అనేది సమాజానికి పరిపూర్ణంగా ఉపయోగపడిన నాడే చిత్రకారుడి జీవితానికి సార్ధకత చేకూరినట్లు అవుతుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కార్మికులకు దసరా బోనస్ ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కార్మికులందరికీ దసరా సందర్భంగా బోనస్ ఇవ్వాలని సిఐటియు నాయకలు డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం సిఐటియు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో బోనస్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బోనస్ చట్టం 1965 ప్రకారం ప్రతి కంపెనీలో పర్మినెంట్, క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులందరికీ యాజమాన్యాలు బోనస్ చెల్లించాల్సి ఉందన్నారు. లాభ నష్టాలతో

నిమిత్తం లేకుండా యాజమాన్యాలు నెల జీతం (8.33 శాతం) బోనస్ కార్మికునికి చెల్లించాలన్నారు. యాజమాన్యాలు బోనస్‌ను చెల్లించకపోతే చెల్లించమని కార్మికులందరూ డిమాండ్ చేయాలని, ఈ విషయంలో కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు ఎన్‌సిహెచ్ సుప్రజ, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, విటిపియస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డొంక రోడ్ల అభివృద్ధికి చర్యలు : కొమ్మినేని

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం మాగల్లు గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే రోడ్లు పిచ్చి కంపలతో నిండి, రోడ్లు

సక్రమంగా లేవని వ్యవసాయ ఉత్పత్తులు తీసుకురావడానికి, మందు చల్లడానికి రోడ్లు పుడుకుపోయి ఉన్నాయని వాటిని అభివద్ధి చేయడానికి మండల పరిషత్ నిధులు నాలుగు లక్షల రూపాయలతో గోపువాని డొంక పనులను డీసీసీ బ్యాంకు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి ఆశాజ్యోతి, ఎంపీటీసీ పెద సత్యం, నీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంత్రి రోజాపై ఫిర్యాదు

ప్రజాశక్తి-నందిగామ: మంత్రి రోజా బుడబుక్కల కులంపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నందిగామ బుడబుక్కల సంఘం నాయకులు పోలీసు స్టేషనలో ఫిర్యాదు చేశారు. బుడబుక్కల సంఘం నాయకులు దాసరి సత్యం మాట్లాడుతూ మంత్రి రోజా బుడబుక్కల కులాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తమ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మంత్రి రోజాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

20, 21 తేదీల్లో కెఎల్‌యులో సాంకేతిక ఉత్సవ్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రతి ఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం సమ్యక్‌ను ఈ నెల 20, 21 తేదీల్లో వడ్డేశ్వరంలోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లో నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ అన్నారు. విజయవాడలోని పరిపాలన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదస్సుకు దేశవ్యాప్తంగా ఆయా కళాశాలలు, యూనివర్సిటీలకు చెందిన సుమారు 15వేల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. రెండు రోజులు జరిగే ఈ సాంకేతిక సదస్సులో పలు సాంస్కతిక కార్యక్రమాలు, సదస్సులతో పాటు విద్యార్థుల ప్రదర్శనలు ఉంటాయన్నారుఏ. సమ్యక్‌కు చైర్మన్‌లుగా డాక్టర్ ఎ.శ్రీనాథ్, డాక్టర్ బి.జయకుమార్ సింగ్, కన్వీనర్‌లుగా డాక్టర్ ఎం.సుమన్, డాక్టర్ టి.పవన్ కుమార్, డాక్టర్ అమరేంద్ర, డాక్టర్ పి.వెంకటేశ్వర్లు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, కమిటీ సభ్యులు వినయ్ మాట్లాడుతూ ప్రాంతాలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు అనే తారతమ్యం లేకుండా దేశ వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ విద్యార్థులందరూ ఒకే వేదిక మీద జరుపుకునే సాంకేతిక పండుగ సమ్యక్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో విసిలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, చరిష్మ, ఆస్రిత తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మర్రి రాజశేఖర్

మైలవరంలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్

ప్రజాశక్తి-మైలవరం: ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్సీ, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ అన్నారు. స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో బుధవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, పడమట సురేష్ బాబు. ఏఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, రైతు సంఘం జిల్లా కన్వీనర్ జొన్నలగడ్డ గంగాధరరావు అప్పిడి కిరణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. మర్రి రాజశేఖర్ మైలవరంలో కార్యకర్తల సమావేశానికి హాజరవుతున్న నేపథ్యంలో మంగళవారం రాత్రి ఫ్లెక్సీ బ్యానర్ ఏర్పాటు విషయమై వైసిపి, టిడిపి నాయకులు మధ్య జరిగిన తోపులాట ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ నేపథ్యంలో పంచాయతీ సెంటర్ వద్ద బుధవారం ఉదయం నుండి సిఐ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీగా మోహరించారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మైలవరం వస్తారని సమాచారం అందడంతో పోలీసులు ముందుగానే గొల్లపూడిలో ఆయనను నివాసం వద్ద హౌస్ అరెస్టు చేశారు. **నందిగామ :** శ్రీకరం కళ్యాణ మండపంలో జరిగిన వైసిపి నందిగామ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మర్రి రాజశేఖర్ మాట్లాడారు. ఆంధ్రాకు సిఎంగా జగనే ఎందుకు కావాలి? కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరులోని యెట్ హోంలో జరిగిన సమావేశంలో మర్రి రాజశేఖర్, పూనూరు గౌతమ్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, ఎంపిపి గద్దల భారతి పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా టిడిపి ప్రచారం

గంపలగూడెంలో...

ప్రజాశక్తి-గంపలగూడెం: అక్రమార్కుల చెర నుండి చంద్రబాబును రక్షించుకుంటామని టిడిపి మండల అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి పేర్కొన్నారు. బుధవారం టౌన్ పరిధిలో గల పడమట దళితవాడలో బాబుతో మేము కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. స్థానిక నాయకులు కోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా చంద్రబాబును ఇరికించి ఇబ్బంది పెడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు కాజా రవికుమార్, దోర్నాల రామకృష్ణ, రేగళ్ల నాగిరెడ్డి పాల్గొన్నారు. **వన్‌టౌన్:** బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా బుధవారం 53వ డివిజన్లో టిడిపి నాయకులు పర్యటించారు. జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో పోతిన వెంకట మహేష్‌ని టిడిపి మైనార్టీ నాయకులు ఎం.ఎస్ బేగ్ తదితరులు కలిసి కరపత్రం అందజేశారు. ప్రజలకు అన్యాయం చేస్తున్న ఈ వైసిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టే విధంగా జనసేన, టిడిపి పార్టీలు కలసికట్టుగా ముందుకు సాగాలన్నారు. **జగ్గయ్యపేట:** మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో మండలంలోని చిల్లకల్లు గ్రామంలో బాబుతో నేను సైతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, రావూరి విశ్వనాథం, ముత్తినేని అశోక్, కారుపాటి నాగేశ్వరరావు, గోళ్ల రామకష్ణ, బ్రహ్మేశ్వరరావు, బండారు కష్ణ, నర్ర వేణు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు పరిశీలించారు. రూ.7 లక్షల వ్యయంతో గొల్లపాలెం గట్టు రామాలయం అడ్డరోడ్డులో నిర్మాణంలో ఉన్న పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడతూ పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా పెండింగ్ బిల్లు మంజూరు కాలేదని, అందువలన నగరంలో అభివద్ధి పనులు ఆలస్యం అవుతున్నాయని, నగరానికి ఇవ్వవలసిన రూ.500 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేస్తే కొండ ప్రాంతాల అభివద్ధి పనులు, నగరంలో నిలిచిన అభివద్ధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ ప్రాంతాలు అభివద్ధి కమిటీ నాయకులు కె.సూరిబాబు, డివిజన్ పెద్దలు కే లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కార్యాలయం వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

నగరంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద బుధవారం సాయంత్రం ఉద్రిక్తత చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లాకు చెందిన మహిళ తనకు అన్యాయం జరిగిందంటూ పార్టీ కార్యాలయం వద్ద పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. వివరాల్లోకి వెళితే పార్టీలో వేధింపులు తాళలేక పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తుంది. పార్టీ అధ్యక్షురాలు మహిళ అయినా ఒక మహిళగా తనకు అన్యాయం జరిగిందని మీడియా ముందు ఆమెతెలిపింది. అన్నమయ్యా జిల్లాకు చెందిన అంజనా ప్రభుత్వ ఉద్యోగం వదులుకుని రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపింది. మునిసిపల్ చైర్ పర్సన్ విషయంలో జరిగిన చిన్న వివాదం అప్పటి నుండి తనను పార్టీలో కొంత మంది టార్గెట్ చేసి వేధిస్తున్నారని ఆరోపించారు. ఈవిషయాన్ని గతంలో పార్టీ అధ్యక్షులు సోము వీర్రాజు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన కొంత మందిని వార్నింగ్ ఇవ్వడంతో పాటు సీరియస్‌గా తీసుకున్నారన్నారు. అయితే మరలా తనను ఏదో ఒక లాగా కొంత మంది పార్టీ నాయకులు వేధిస్తున్నారని తనకు జరిగిన అవమానం కారణంగానే ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సైబర్ నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు రేంజ్ డీఐజీ జి.వి.జి అశోక్ కుమార్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో బుధవారం దిశా , ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి రికార్డు పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిజిపి ఆదేశాల మేరకు శాంతి భద్రతలు అదుపు చేస్తున్నామన్నారు. అలాగే సైబర్ నేరాలు నియంత్రణకు ఇప్పటికే పటిష్టవంతమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి పోలీస్ స్టేషన్ కు ఇద్దరు కానిస్టేబుల్ కు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం భార్యాభర్తల కేసులు పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి కేసు నమోదు చేసి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. దిశా పోలీస్ స్టేషన్లో అధికారులు, సిబ్బంది పనితీరు బాగుందని కితాబు ఇచ్చారు.అలాగే రికార్డులు నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు.. ఇటీవల మొబైల్ ఫోన్ల వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని వాటి పట్ల యువతి ,యువకులు జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. అలాగే చిన్న పిల్లలకు గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్ ల పై అవగాహన కల్పిస్తామన్నారు. అదేవిధంగా గంజాయి నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో గంజాయిని నియంత్రించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జాషువా, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఐజి అశోక్‌కుమార్

డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంలో కొద్దిపాటి వర్షానికి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవుట వలన, దానిలో సిల్టు రెగ్యులర్‌గా తీయకపోవడం వల్ల మచిలీపట్నం ప్రధానమైన రహదారులు ముంపుకు గురి అవుతున్నా యని దినివల్ల నగరంలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నార సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కృష్ణా జిల్లా కలెక్టర్ మచిలీపట్నం నగరాన్ని సుందర నగరంగా, రూపురేఖలు మారుస్తామని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం సిపిఎం మచిలీపట్నం నగర కమిటీగా స్వాగతిస్తుందన్నారు. అదే సందర్భంలో ప్రధానమైన డ్రైనేజీ వ్యవస్థను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని, తరచూ చిన్నపాటి వర్షానికి ముంపు గురవుతున్న ప్రధానమైన రహదారులను, డ్రైన్లను పటిష్ట పరచాలని తద్వారా మచిలీపట్నం అభివృద్ధికి కృషి చేయాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎంనగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సి హెచ్ రాజేష్,పార్టీ సీనియర్ నాయకులు కే. శర్మ, నగర కమిటీ సభ్యులు సి హెచ్.జయ రావు, ఎండి యునస్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పెడన నియోజవర్గం ముంజులూరు గ్రామానికి చెందిన వీరవెంకటపాండురంగారావు ఇటీవల ప్రమాదంలో గాయపడి కాలుకు శస్త్ర చికిత్స జరిగింది. పేద కుటుంబం కావడం తో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వీరికి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధితుడికి నిత్యావసర వస్తువులతో పాటు 10 వేల రూపాయలునగదు అందజేశారు. బాధితుని ఆర్థిక పరిస్థితి గమనించిన రామకృష్ణ బాధితుడు కోలుకునే వరకు ప్రతినెలా పదివేల రూపాయలు పంపిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా వైద్యానికి అయ్యే ఖర్చులను కూడా అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గాదె శ్యాముల్, గడ్డం రాజు పాల్గొన్నారు.

సాగునీటి కోసం వినతి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు నుంచి ఉల్లిపాలెం వైపుకు వెళ్ళు 11 నెంబర్ పంట కాలవ కింద పంట పొలాలకు సాగునీరు ఇప్పించాలని కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు కోరారు. బుధవారం స్థానిక రైతులతో కలిసి కోడూరు మండల తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి నీరు లేక ఎండిపోతున్న వరి దుబ్బులను తాసిల్దార్ లతీఫ్ భాషకు చూపించారు.సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సజావుగాఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తనిఖీ : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఎలక్షన్ ప్రక్రియలో కీలకమైన బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్స్ తనిఖీ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం మచిలీపట్నం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) గోడౌన్లో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ఈవీఎం గోడౌన్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలను సజావుగా నిర్వహించే క్రమంలో భాగంగా జిల్లా కేంద్రం మచిలీపట్నంకు చేరుకున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల పనితీరును పరిశీలించే ప్రక్రియ సజావుగా జరుగుతున్నట్లు తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు 5,600, కంట్రోల్ యూనిట్లు 4,361, వీవీప్యాట్స్ 5,232 జిల్లాకు రాగా, ఫస్ట్ లెవెల్ చెక్ ప్రక్రియ ద్వారా వాటి పని తీరును తనిఖీ చేస్తున్నామన్నారు. రోజుకు 200 చొప్పున ఇప్పటి వరకు 520 యూనిట్లను తనిఖీ చేయగా, వాటిలో కంట్రోల్ యూనిట్లు 4, బ్యాలెట్ యూనిట్లు 9, వీవీప్యాట్స్ 10 లోపాలు ఉన్నట్లు తనిఖీలో బయట పడినట్లు ఆయన వెల్లడించారు. రానున్న 12 రోజులలో మిగిలిన ప్రక్రియను మొత్తం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. భద్రతా పరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గోడౌన్ వద్ద సీసీ కెమెరాలతో పాటు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ పర్యవేక్షకులు డిపిఒ వాగేశ్వర నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

నీరందించి పంటలను కాపాడాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : గత రెండు నెలలుగా కాలవలలో నీళ్లు లేకపోయినా వర్షము నీళ్లపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నా రైతులను పట్టించుకునే నాధుడేలేడని కౌలురైతుసంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు విచారం వ్యక్తంచేశారు. కంకిపాడు మండలం వేల్పూరు, ఉప్పులూరు గ్రామాలలో నీళ్లలేక ఎండిపోతున్న వరి పొలాలను కౌలు రైతు, రైతు సంఘం ప్రతినిధులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కౌలు రైతులే ఎక్కువమంది సాగులో ఉన్నారని, కౌలు చెల్లించి ఇప్పటికే ఎకరానికి 20,000 రూపాయలు పైగా పెట్టుబడి పెట్టారని వరి చేను పొట్ట దశలో ఉన్నప్పుడు నీళ్లు లేకపోవడం వలన చేను ఎండిపోవడం, తద్వారా దిగుబడి తగ్గి కౌలు చెల్లించటానికి కూడా చాలని పరిస్థితి ఉంటుందన్నారు. అందువలన ప్రభుత్వం వెంటనే స్పందించి వరి పొలాలకు నీళ్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కోమటికుంట లాకు వద్ద నీటిని నిలబెట్టి పొలాలకు నీరందించి, రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఉప్పులూరు గ్రామ కార్యదర్శి వి అంజనేయులు, కౌలు రైతు సంఘం గ్రామ నాయకులు కలపాల మురళి,.సాంబయ్య, టి నరేష్ పాల్గొన్నారు.

ఏలూరు కాల్వకు సాగునీరు అందించాలి : సిపిఎం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : వరిపైరు పొట్టకు వచ్చే కీలకదశలో సాగునీరందాకపోవడంతో దిగుబడితగ్గుతుందని రైతులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని సిపిఎం బాపులపాడు మండల కార్యదర్శి భేత శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.పెరికీడు గ్రామంలోని ఏలూరు కాలువను మంగళవారం రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఏలూరు కాల్వ కింద సాగు అవుతున్న పంట పొలాలకు సాగునీరు అందించాలని బాపులపాడు మండల పరిధిలో పలు గ్రామాల్లో వరి పంటకు సాగునీరు అందక పంటలు పరిస్థితి వచ్చిందన్నారు.చివరి భూములకు నీరు అందక ,పొట్ట దశలో ఉన్న వరి పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. కాలవలో నీటి సామర్థ్యం 16 క్యూసెక్కులు అయితే ప్రస్తుతం 600 నుండి 800 క్యూసెక్కులు నీటిని మాత్రమే వదులుతున్నారన్నారు. ఈ విధంగా చేయడం వల్ల పంటలకు సాగునీరు అందక కాలంలో నీరు వధాగా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా కనీసం 1200 క్యూసెక్కులు నీటిని వదిలి రైతులు సాగునీటి అవసరాలను తీర్చాలని అన్నారు. పంట నష్టం వాటిల్లకముందే అధికారులు స్పందించి వీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికైనా అధికారులు సాగునీటి విడుదలను పెంచి పంటలను రక్షించాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేపడతామని భేత శ్రీనివాసరావు హెచ్చరించారు.

పంట నమోదు ప్రక్రియ పూర్తి

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలో ఖరీఫ్ 2023 సంవత్సరానికి సంబంధించి పంట నమోదు ప్రక్రియ పూర్తయినట్లు మండల వ్యవసాయధికారిణి సాయి సింధు బుధవారం తెలిపారు. ఈకేవైసి 93 శాతం మాత్రమే పూర్తయిందని, పెండింగ్ ఉన్న రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి తమ ఈకేవైసీను పూర్తి చేసుకోవాలని కోరారు. పంట నమోదు మరియు ఈకేవైసీ పూర్తయిన రైతులకు మాత్రమే ధాన్యం కొనుగోలు, సున్న వడ్డీ పంట రుణాల,ఇన్పుట్ సబ్సిడీ,పంటల బీమా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయి కావున ఇకవైసి పూర్తి చేయించుకోవాలని రైతులకు సూచించారు.

ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు వైద్యం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా నడుస్తుందని తిప్పనగుంట సొసైటీ అధ్యక్షులు మూల్పూరు ప్రభుకాంత్ అన్నారు. బాపులపాడు మండలం తిప్పనగుంట గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ కలపాల భీమయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈఓ సురేష్, డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ , గ్రామ వీఆర్ఓ విజయ్ సాయిరెడ్డి పర్యవేక్షణలో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్మయి వారి సిబ్బంది సుమారుగా 500 మంది కి పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజాశక్తి-గన్నవరం : జగన న్న సంక్షేమ పాలనను ఇంటింటికీ తీసుకెళ్లే ప్రజలను చైతన్యం చేయాలని గన్నవరం ఎంపీపీ అనగాని రవి పిలుపునిచ్చారు. పురుషోత్తపట్నంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 350 మందిని వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం జడ్పీటీసీ ఏఈ రాణి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ నందు బుధవారం "జగనన్నఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డోకిపర్రు గ్రామం నుండి వచ్చిన ప్రజల వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి 657 మందికి అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి ఎంపీపీ కొడాలి సురేష్, సర్పంచ్ జ్యోతి, తాసిల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్ పాల్గొన్నారు.ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశంలోనే మొట్టమొదటిదని, అది దేశానికి ఆదర్శమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రశంసించారు. బుధవారం పంచాయతీ పరిధిలోని కొత్తపేట గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రారంభించారు. తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీ నారాయణ, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందించాలని లక్ష్యంతో మంటాడ గ్రామంలో ఎనిమిది వందల మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సర్పంచ్ నందమూరి వీరమ్మ అన్నారు. బుధవారం మండలంలోని మంటాడ ప్రాథమిక పాఠశాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ విటల్ పాల్, ఎంపీటీసీ మెరుగ లక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, కోడిపోయిన కోటేశ్వరరావు, కమలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మమత, బాలాజీ, మండల వైయస్సార్ పార్టీ నాయకులు ఎలమంచిలి గణేష్, సొంటి వెంకటేశ్వరావు,గంజాల సీతారామయ్య పాల్గొన్నారు. ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని స్థానిక కాలేఖనపేట మునిసిపల్ హై స్కూల్ నందు 30వ సచివాలయము, వర్రెగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ లలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమును మచిలీపట్నం నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ బుధవారం సందర్శించారు. 30,38 వ సచివాలయ పరిధిలోని ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ శీలం నాగ కుసుమ రాణి, మాడపాటి విజయలక్ష్మి , వార్డు కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో...

పాలకవర్గ సభ్యులకూ తప్పనితిప్పలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారంతో నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో దుర్గమ్మ శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. అయితే ఉత్సవాల నేపథ్యంలో దేవాలయకు వచ్చే భక్తుల ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన పాలకవర్గ సభ్యులకు తిప్పలు తీప్పటం లేదు. ఉత్సవాల తొలి రోజే పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్యకు చేదు అనుభవం ఎదురైంది. ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆవాక్కైన సత్తయ్య నేను ట్రస్ట్ బోర్డు సభ్యుడనని, సేవ చేయటానికే వచ్చానని వారికి చెప్పుకుని ముందుకు సాగారు. అదే క్రమంలో ఒక్కోసారి కొండ దిగువన వున్న ప్రజలకి ఏమైనా అవసరం వస్తే కిందకి వెళ్లాల్సి ఉంటుంది. దీంతో మహామండపం మెట్లు ఎక్కి, దిగి తిరగాల్సి రావటంతో చాలా ఇబ్బందులకు గురి కావల్సి వస్తోందని, కానీ ఎన్ని సార్లు ఇలా మెట్ల మార్గంలో తిరగగలమని కట్టా సత్తయ్య వాపోతున్నారు. తాము తీసుకువచ్చి ఎవ్వరినీ విఐపి దర్శనాలు చేయించటం లేదని అన్నారు. కొంతమంది అధికారుల తీరువల్ల ఇబ్బందులు పడాల్సి వస్తోందని, దుర్గగుడి పాలకవర్గ సభ్యులుగా తాము సేవకులమే అని కట్టా సత్తయ్య అంటున్నారు.

మెట్లు ఎక్కిపైకి వస్తున్న పాలకవర్గ సభ్యులు కట్టా సత్తయ్య

దుర్గా ఘాట్‌లో జల్లుస్నానం



ఆలయంలో యాత్రికులు

ఇంద్రకీలాద్రికి పెరిగిన రద్దీ

• నాల్గో రోజు మహాలక్ష్మీదేవిగా దుర్గమ్మ దర్శనం • అలరిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం దుర్గమ్మ శ్రీమహాలక్ష్మీదేవి రూపంలో యాత్రికులకు దర్శనమిచ్చారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు యాత్రికులకు అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానికి ప్రముఖులు తరలివస్తున్నారు. యాత్రికుల రద్దీ క్రమంగా పెరుగుతోంది. దుర్గమ్మను దర్శించుకునేందుకు నగరం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుండి యాత్రికులు తరలివచ్చారు. సుమారు 60 వేల మందికి పైగా శ్రీ మహాలక్ష్మీదేవిని దర్శించుకున్నట్లు దేవస్థాన అధికారులు చెబుతున్నారు. ఇక రానున్న రోజుల్లో భారీ సంఖ్యలో యాత్రికులు దుర్గమ్మ ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. 20వ తేదీ శుక్రవారం మూలానక్షత్రం రోజున సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మను దర్శించుకునేందుకు లక్షలాది మంది యాత్రికులు వచ్చే అవకాశం ఉండటంతో దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మహామండపం వైపున గల ఖాళీ స్థలంలో ఏర్పాటుచేసిన కళావేదికపై నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. భరతనాట్యం, కూచిపూడి వంటి నృత్యాలతో కళాకారులు ఆకట్టుకుంటున్నారు. అలాగే దేవాలయంలో ఉత్సవాల నేపథ్యంలో డప్పు కళాకారులు వాయిద్యాలతో ఆకట్టుకుంటున్నారు.

అన్నదానం పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్, భవానీపురం: శరన్నవరాత్రి ఉత్సవాలకు వస్తున్న వేలాది మంది యాత్రికులకు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదానంలో భాగంగా అందిస్తున్న ఆహార పదార్థాలు అత్యంత రుచికరంగా, మహాద్భుతంగా ఉన్నాయని దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ నిత్యాన్నదాన కేంద్రంలో భోజనం చేసి మరీ ప్రశంసించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.ఎస్.రామరావులతో కలిసి నిత్యాన్నదాన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. యాత్రికులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఉక్కపోత ఎక్కువగా ఉండటంతో అన్న ప్రసాద కేంద్రంలో అత్యవసరంగా ఫ్యానులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం 20 నుంచి 25 వేల మంది వరకు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారని, మూలా నక్షత్రం రోజున మరింత మంది వచ్చే అవకాశాలు ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 20వ తేదీన దేవస్థానానికి రానున్న సందర్భంగా సాధారణ యాత్రికులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

20న విఐపి దర్శనాలు రద్దు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఈ నెల 20వ తేదీ శుక్రవారం కనక దుర్గ అమ్మ వారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజు రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు రెండు నుండి రెండున్నర లక్షల మంది యాత్రికులు అమ్మ వారి దర్శనం కొరకు తరలి వచ్చే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు తెలిపారు. రద్దీని దృష్టిలో పెట్టుకొని మూలా నక్షత్రం రోజు విఐపి అంతరాలయం దర్శనాలను రద్దు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. కొండ పైకి ఎటువంటి వాహనాలను అనుమతించటంలేదని కేవలం క్యూ లైన్ల ద్వారా మాత్రమే యాత్రికులు అమ్మవారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

అన్నదానాన్ని పరిశీలిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

వికలాంగులు, వృద్ధులు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాలక మండలి సూచించిన సమయాల్లో దర్శనానికి రావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు ఉదయం 8 నుండి 10 గంటల మధ్యలో, సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్యలో, వికలాంగులు, వృద్ధులు ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యలో, సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్యలో పాలక మండలి అవకాశం ఇస్తుందన్నారు.

ఇంద్రకీలాద్రిపై ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉష శ్రీచరణ్ అన్నారు. బుధవారం అంతరాలయంలో దర్శనం చేసుకున్న అనంతరం మంత్రి మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అందించాలని.. సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ దుర్గమ్మను దర్శించుకున్నారు.

నేడు శ్రీ మహాచండీ దేవి అలంకారం

ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా ఉత్సవాలలో భాగంగా ఐదో రోజు గురువారం శ్రీ మహాచండీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనం ఇవ్వనున్నారు.

ఘనంగా దుర్గమ్మ ఉత్సవాలు

చిట్టినగర్‌లో...

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దసరా ఉత్సవాల్లో నాల్గో రోజైన బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంతో యాత్రికులకు దర్శనమిచ్చారు. ఏపీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు అమ్మవారిని దర్శించుకున్నారు. వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్, క్రీడాకారిణి జ్యోతి సురేఖ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పట్టు చీర సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిల్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో...

రూ.లక్షతో అమ్మవారికి అలంకరణ

మైలవరంలో...

ప్రజాశక్తి-మైలవరం: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ పాండురంగ రుక్మిణి సమేత ఆలయంలో ఉన్న అమ్మవారిని బుధవారం లక్ష రూపాయలతో అలంకరించారు. రూ.500, 200 నోట్లతో అలంకరించిన అమ్మవారిని యాత్రికులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు.

కంచికచర్ల : స్థానిక శ్రీ విశ్వశాంతి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవతా విగ్రహాన్ని గజలక్ష్మి దేవి అలంకరణ చేశారు. స్థానిక వసంత కాలనీ, హనుమాన్ పేట తదితర చోట్ల వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి దేవాలయం, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, శివాలయం, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెనుగంచిప్రోలు: శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో దుర్గా మల్లేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రుల మండపంలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే మండపాలు వద్ద మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మలను తీసుకువచ్చి ఆట పాటలతో బతుకమ్మ పూజలు నిర్వహించారు.

జగ్గయ్యపేట: పట్టణ సమీపంలోని విఎస్‌పి క్వార్టర్స్ ప్రాంగణంలో గల నాగ సత్యమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని మహాలక్ష్మి దేవిగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం అనంతరం వివిధ రకాల నోట్లతో అమ్మవారిని అలంకరించారు. ప్రముఖులు కృష్ణమూర్తి, మాధవి దంపతులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పిఆర్‌కె రాజు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు నృత్య నీరాజనం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

దుర్గమ్మకు యువ కళాకారులు ప్రతిరోజూ తమ నృత్యాభినయంతో నృత్య నీరాజనాలు అర్పిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎంతోమంది కళాకారులు ఎటువంటి లాభాపేక్ష లేకుండా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిర్వహిస్తున్న కళావేదికపై తమ అభినయంతో వేలాది మంది యాత్రికులను తమ నృత్యాభినయంతో అలరింపజేస్తున్నారు. నిత్యం యాత్రికులతో కళకళలాడే కనకదుర్గా నగర్‌లో ఏర్పాటు చేసిన కళా వేదికపై చిన్నారుల మొదలు ఎంతో అనుభవం ఉన్న కళాకారులు సైతం తమ కళా సౌందర్యాన్ని ఆవిష్కరిస్తున్నారు. బుధవారం జరిగిన కళా ప్రదర్శనలు ఆసాంతం ప్రేక్షకులను మైమరపించాయి. ఉదయం పది గంటలకు గణపతి భజనతో ప్రారంభమైన ఈ కళావేదికపై వెంకటరమణ శిష్య బృందం వైష్ణవి, వైదేహి వీణానాదం, ఎస్.దుర్గేష్ నందిని శిష్య బందం ఎండి సర్వేశ్వరి ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు, వేదాంతం రాజగోపాల్ చక్రవర్తి శిష్యురాలు టి.గౌరీసరస్వతి అభినయించిన ఆంధ్ర నాట్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సాంస్కృతిక సౌరభాలకు మృదంగం కళాకారిణి జగన్మోహిని, వయోలిన్ కళాకారుడు చావలి శ్రీనివాస్ సంగీత సహకారం అందించారు.

అబ్బురపరిచిన వసుంధర

గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కుమార్తె చిరంజీవి లక్ష్మీ వసుంధర అరంగేట్రం కార్యక్రమంగా ప్రదర్శించిన భరతనాట్యం ప్రేక్షకులను పరవశింపజేసింది. వసుంధర తన మనోహరమైన నృత్య కదలికలు, కళాత్మక వ్యక్తీకరణలతో వేదికను అలంకరించడంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయడంతో అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఆమె అపారమైన ప్రతిభను, కఠినమైన శిక్షణను ప్రదర్శిస్తూ కళారూపం పట్ల ఆమెకున్న అంకితభావం ఆమె ప్రదర్శన అంతటా ప్రకాశవంతంగా ప్రకాశించింది.

సిపిఎం హామీల అమలేదీ...?

- కోడూరు-అవనిగడ్డ రోడ్డు నిర్మాణం హామీకి ఏడాది పూర్తి
- నిత్యం గుంతలరోడ్డుతో ప్రయాణీకుల అవస్థలు

ప్రజాశక్తి-కోడూరు : గత ఏడాది అక్టోబర్ 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవనిగడ్డ పర్యటనలో భాగంగా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో అవనిగడ్డ నియోజకవర్గం లో పలు అభివద్ధి కార్యక్రమాలకు 93.50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు వరాల జల్లులు కురిపించారు. దానిలో భాగంగా కోడూరు-అవనిగడ్డ రహదారి నిర్మాణానికి 35 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నామని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. కోడూరు రోడ్డు నిర్మాణ విషయంలో హామీ ఇచ్చి నేటికీ ఏడాది పూర్తయిన ఆచరణకు నోచుకోకపోవడంతో ముఖ్యమంత్రి మాటల హామీలు చేతల రూపం దాల్చడం లేదని ఈ రోడ్డులో ప్రయాణిస్తుంటే ఎక్కడ ప్రాణాలు పోతాయో అన్నట్లు ఉందని ప్రయాణీకులు, కోడూరు మండల ప్రజలతో పాటు హంసలదీవి సాగర తీరానికి వచ్చే పర్యాటకులు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడిగిన వెంటనే కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారి కి నిధులు, నియోజకవర్గంలో పలు అభివద్ధి కార్యక్రమాలకు జగన్మోహన్ రెడ్డి నిధులు మంజూరు చేశారని అలాంటి ముఖ్యమంత్రి దేశంలోనే ఎక్కడ ఉండరని స్థానిక శాసనసభ్యులు ఆరోజు జరిగిన సభలో ప్రశంసల వర్షం కురిపించారు. మరి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఏమైందని ప్రతిపక్షా పార్టీలతో పాటు, సామాన్య ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డు విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులను, ఆర్ఎంబి, ఇరిగేషన్ శాఖ అధికారులను అడుగుతుంటే రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, ఇంకా అనుమతులు మంజూరు కాలేదని ప్రభుత్వం ముద్దులతోపాటు నిధులు మంజూరు కాగానే కోడూరు అవనిగడ్డ రోడ్డు నిర్మాణం చేపడతామని వారు చెబుతున్నారు. 2024 ఎలక్షన్స్ లోపు ఎట్టి పరిస్థితుల్లో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందని కోడూరు మండలం ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు.

కోడూరు-అవనిగడ్డ రోడ్డు దుస్థితి

విద్యార్థినులకు అభినందనలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) నిర్వహించిన వర్క్ షాప్ లో కృష్ణా విశ్వవిద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు.'స్పేస్ సిట్యేషనల్ అవేర్నెస్, స్పేస్ ట్రాఫిక్ మనేజ్మెంట్' అనే అంశంపై ఇస్రో ప్రధాన కార్యాలయంలో మూడు రోజులు పాటు నిర్వహించిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ భౌతికశాస్త్ర విభాగంకు చెందిన నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందు కోసం ఇస్రో ఆన్లైన్ లో నిర్వహించిన పరీక్షలో రెండు వేల మంది పాల్గొనగా రెండు వందల మంది విద్యార్థులను ఎంపిక చేశారు. అందులో కృష్ణా విశ్వవిద్యాలయం నుంచి ఎంపికైన నలుగురు విద్యార్థులను ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి అభినం దించారు. ఈ కార్యక్రమంలో భౌతికశాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ సల్మా బేగం తదితరులు పాల్గొన్నారు.

21న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన ప్రసిద్ధ నిపుణులు కడప జిల్లా వాస్తవ్యులు పదిరూపాయల డాక్టర్గా పెరుగాంచిన డాక్టర్ నూరి పారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలకు నారాయణ రావు నగర్లో నిర్వహించబడుతుందని, ఈ వైద్య శిబిరాన్ని చల్లపల్లి, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యోగాల కల్పనే లక్ష్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే జాబ్ మేళాల లక్ష్యం అని జిల్లా ఉపాధి కల్పన అధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డి.విక్టర్ బాబు, యస్. శ్రీనివాసరావు లు తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మచిలీపట్నంలోని ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో మొత్తం 67 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారికి ఇంటర్వ్యూలు నిర్వహించగా 23 మంది ఎంపికయ్యారన్నారు. ఈ జాబ్మేళాలో, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్, అపోలో ఫార్మసీ, మెడ్ ప్లస్ ఫార్మసీ, ఐసీఐసీఐ బ్యాంక్, డైకిన్ తదితర కంపెనీలలో గల వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్నెస్ట్, సీనియర్ అడ్వకేట్ వి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డి.విక్టర్ బాబు

ఉత్సవాల్లో సేవలు అభినందనీయం

భక్తులకు పండ్లు అందజేస్తున్న డాక్టర్ ఎ. శ్రీధర్రెడ్డి, పుట్టగుంట సతీష్ కుమార్

ప్రజాశక్తి-హనుమాన్జంక్షన్ : దసరా నవరాత్రులు పురస్కరించుకొని విజయవాడ దుర్గామాత దర్శనానికి వెళుతున్న భవానీ మాలధారుల భక్తులకు పుట్టగుంట సతీష్ కుమార్ 14 సంవత్సరాలుగా సేవలందించడం అభినందనీయమని రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎ. శ్రీధర్రెడ్డి అన్నారు. బొమ్ములూరులోని ఫ్యాక్టరీ ఆవరణలో పుట్టగుంట సతీష్ కుమార్ ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అమ్మవారికి పూజచేసి బుధవారం ఆయన ప్రారంభించారు.దూరప్రాంతాల నుండి కాలినడకన వచ్చే భవానీ మాలదారులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి విశ్రాంతి సదుపాయాలను, వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త దండమూడి స్టాలిన్బాబు, పుట్టగుంట అతీష్ కలసి భవానీమాలదారులకు పండ్లు మజ్జిగ మంచినీటి బాటిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగం స్వామి, అట్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్.సి/ఎస్.టి అత్యాచార నిరోధక చట్టం అమలుపై జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీలో నాన్ అఫిషియల్ సభ్యుల నియామక ఎంపిక కోసం అర్హత కలిగిన ఎస్సి, ఎస్టి సభ్యుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు షేక్ షాహిద్ బాబు ప్రకటనలో తెలిపారు.ఎన్జి ఓ స్ తో అనుబంధాన్ని కలిగి ఉన్న ఎస్ సి,ఎస్టీ అభ్యర్థులు కాకుండా ఇతర వర్గాలకు చెందిన సభ్యులను జిల్లా, స్థాయిలో జరిగే జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీలో సభ్యులుగా నియమించుటకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకొవచ్చు అన్నారు. కాబట్టి అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో దరఖాస్తులను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, కృష్ణాజిల్లా, మచిలీపట్టణం కార్యాలయంలో ఈ నెల 21తేదీలోపు సమర్పించాలని కోరారు.

క్రీడాకరులను అభినందిస్తున్న మున్సిపల్ కమిషనర్

ముగిసిన బాలబాలికల శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ఎస్పిఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉమ్మడి కృష్ణాజిల్లా జూనియర్ బాల,బాలికల శిక్షణా శిబిరం బుధవారం ముగిసింది. ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు బాల, బాలికల జూనియర్స్ విభాగంలో చిత్తూరు జిల్లాలో జరిగే 42వ రాష్ట్రస్థాయి ఖో- ఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కష్ణాజిల్లా జట్లకు ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల నిర్వహించిన శిక్షణా శిబిరం బుధవారంతో ముగిసింది. జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారులను మున్సిపల్ కమిషనర్ వి.మురళీకష్ణ, మాజీ ఫస్ట్క్లాస్ మెజిస్ట్రేట్ దేవు నరసింహారావు, ఖో- ఖో అసోసియేషన్ అధ్యక్షుడు మడకా ప్రసాద్లు అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణ మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంచుకొని రాణిస్తే ఉన్నత ఉద్యోగాలతో పాటు, చక్కని భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.వి.ఎస్ ప్రసాద్, కోశాధికారి జి.రామారావు, సంయుక్త కార్యదర్శి అనురాధ పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి పెద పారుపూడి : పాడి పరిశ్రమ అభివృద్ధికి పశు పోషకులు కృషి చేయాలని కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రమైన పెదపా రుపూడి గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి ఆధ్వ ర్యంలో బుధవారం లేగ దూడల ప్రదర్శన (అందాల పోటీలు) కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దూడల ప్రదర్శనలో అందమైన వాటిని ఎంపిక చేసి మొదటి ద్వితీయ తతీయ బహుమతులను అలాగే పోటీలో పాల్గొన్న పశు పోషకులకు కూడా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం పశువుల పెంపకం కోసం అనేక సబ్సిడీ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పాల దిగుబడి కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పునుకొల్లు రత్న ప్రసాద్ (నాని), పశు వైద్యులు, పశు పోషకులు పాల్గొన్నారు.

లేడదూడలను పరిశీలిస్తున ఆంజనేయులు

ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమే 'జగనన్నకు చెబుదాం' లక్ష్యం : కలెక్టర్

ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారంతో పాటు వారిలో సంతప్తి స్థాయి పెంపొందించేందుకు ప్రభుత్వం" జగనన్నకు చెబుదాం" ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. "జగనన్నకు చెబుదాం" మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం బుధవారం స్థానిక కాకర్ల కన్వెన్షన్ హాల్లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజత సింగ్, ఎమ్మెల్యే కొ లుసు పార్థసారథి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమే అంతిమ లక్ష్యం అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండా మండలంలోనే అధికారులతో కలిసి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిం దన్నారు. ఈ మేరకు జిల్లాలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగనన్నకు చెబుదాం మండలాల్లో నిర్వహి స్తుండడం వల్ల చాలా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఉయ్యూరులో నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు, భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, డిఆర్ఓ పెద్దిరోజా, ఆర్డీవో విజయ్ కుమార్, జడ్పీ సీఈవో జ్యోతి బసు, మున్సిపల్ కమిషనర్ పి. వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

ఆటోనగర్ ఏర్పాటు చేయాలని సిపిఎం వినతి

ఉయ్యూరులో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కష్ణా జిల్లా కలెక్టర్ కు సిపిఎం నాయకులు అర్జీ సమర్పించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్నకు చెప్పుదాం అనే కార్యక్రమంలో సిపిఎం నాయకులు కలెక్టర్కి పలు సమస్యలు తీసుకువచ్చారు. పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ ఇంటర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. గండిగుంట ఫ్లైఓవర్ ఇరుపక్కల సర్వీస్ రోడ్డులను వెంటనే నిర్మించాలని కోరారు. పట్టణంలోని టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు వారికి కేటాయించిన ఇల్లును వెంటనే పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. బోళ్ళపాడు గ్రామానికి దళితులకు శ్మశాన వాటిక స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు సజ్జ బాలగంగాధర్ ఎస్ కే ఇస్మాయిల్ బి. కీర్తి పాల్గొన్నారు.

చెత్త తరలింపు కేంద్రం నిర్మాణానికి స్థల పరిశీలన

విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్

ప్రజాశక్తి - విజయవాడ : జక్కంపూడి ప్రాంతంలోని సూయేజ్ ట్రీట్మెంట్‌ప్లాంట్ (ఎస్‌టిపి) స్థలంలో నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. టౌన్ ప్లానింగ్, రూరల్ రెవెన్యూ అధికారులతో కలిసి పర్యటించిన ఆయన అక్కడ గార్బేజ్ (చెత్త) ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నిర్మాణానికి ఎదురవుతున్న పలు సమస్యలను పరిశీలించారు. స్టేషన్ నిర్మించే నిమిత్తం కలెక్టర్ నుండి అనుమతి పొందేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థలాన్ని టౌన్ సర్వేయర్ ద్వారా కొలతలు వేయించి చుట్టుత గోడ (వాల్) నిర్మించి, అప్రోచ్ రోడ్ ఏర్పాటుకు అవసరమైన అంచనాలు రూపొందించి సమర్పించాలన్నారు. అలాగే 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి టెండర్ పనులు చేపట్టి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈపర్యటనలో చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) కె.రామ్ మోహన్‌రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, టౌన్ ప్లానింగ్, రూరల్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ స్మృతివనం పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : స్వరాజ్య మైదానంలో నిర్మిస్తున్న అంబేద్కర్ స్మృతివనం, విగ్రహ నిర్మాణ పనులను బుధవారం విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. కారిడార్ చుట్టూ నిర్మిస్తున్న ప్రహరి గోడ పనులను, ఆవరణలో ఏర్పాటు చేస్తున్న గ్రీనరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్, ఎపిఐఐసి అధికారులు, కెపిసి కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

సిఆర్‌డిఎ పరిధిలో అక్రమ లేఅవుట్లు ధ్వంసం

ప్రజాశక్తి - గన్నవరం : ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పరిధిలోని కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వేసిన అక్రమ లేఅవుట్లను బుధవారం ఎపిసిఆర్‌డిఎ అధికారులు తొలగించారు. ఆయా గ్రామాల్లోని వ్యవసాయ భూముల్ల అక్రమంగా వేసి ఉన్న లేఅవుట్లలో రోడ్లు, ప్లాట్లకు వేసిన హద్దు రాళ్లను తొలగించాలని సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ భూముల్లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రోడ్లను నిర్మించి ప్లాట్లుగా విడగొట్టి అమాయక ప్రజలకు విక్రయించడం వల్ల ప్రభుత్వానికి భారీగా గండిపడుతోందని అధికారులు పేర్కొన్నారు. సర్వే నెంబర్ 126 (పి), 134 (పి), 136 (పి), 137 (పి), 140 (పి), 141 (పి)లలో ఒక అనధికార లేఅవుట్, సర్వే నెంబర్ 308 (పి)లో మరో అనధికార లేఅవుట్లో వేసిన రోడ్లను పొక్లయినర్ సాయంతో ధ్వంసం చేశారు. అనధికార లేఅవుట్లలో ప్లాట్లు అమ్మడం చట్ట రీత్యా నేరమని, చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని సిఆర్‌డిఎ కమిషనర్ హెచ్చరించారు. అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు నష్టపోతారని, చట్ట ప్రకారం తీసుకునే చర్యలకు కూడా బాధ్యులవుతారని పేర్కొన్నారు. అనధికార లేఅవుట్లలోని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఆ లేఅవుట్లలో ఎటువంటి భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయబోమని పేర్కొన్నారు. అనధికార లేఅవుట్లగానీ, అనధికార కట్టడాలనుగాని గుర్తించిన వారు వాట్సప్ నెంబర్ :7095599838 (మెసేజ్ కోసం), నెంబర్ 0866-2527154లోగానీ సంప్రదించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్నిప్రమాదంలో షాపు దగ్ధం

ప్రజాశక్తి- నందిగామ

ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ పాత బస్టాండ్‌లో బుధవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సుమారు కోటి రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం...పాత బస్టాండ్లోని శ్రీ బాలాజీ డోర్స్ - వుడ్ వర్క్ షాప్‌లో తెల్లవారుజాము వరకు వర్కర్లు పనిచేశారు. పని ముగించుకుని షాపుకు తాళాలు వేసి వెళ్లిన కొద్దిసేపటికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. దీంతో షాపులో ఉన్న ఫర్నీచర్, మిషనరీ కాలిపోయింది. సుమారు రూ.80 లక్షల నుండి కోటి రూపాయల వరకు నష్టం వాటిల్లిందని షాపు యజమాని మెండే ప్రసాద్ తెలిపారు. నందిగామ, కంచికచర్ల అగ్నిమాపక సిబ్బంది రెండు గంటలపాటు శ్రమించి మండలను అదుపులోకి తెచ్చారు. నందిగామ ఎసిపి జనార్ధన్ నాయుడు, పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ హనీష్, ఎస్ఐ పండు దొర, ఎఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య వేర్వేరుగా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

విద్యార్థులకు పలు రకాల పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : దసరా సెలవుల సందర్భంగా సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రేడ్ -2 శాఖా గ్రంథాలయంలో బుధవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. నీతి కథలు చెప్పించడం, చదివించడం, పుస్తక సమీక్షలు నిర్వహించడడం చేశారు. రిటైర్డ్ సాఫ్టవేర్ ఉద్యోగి ఆర్. శ్రీనివాసులు స్పోకెన్ ఇంగ్లీష్‌లో, విద్యావేత్త బి.వినోద్ కుమార్ జనరల్ నాలెడ్జ్‌లో శిక్షణ ఇచ్చారు. ఈ సంరద్భంగా క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పి.సంపత్ కుమార్ రికార్డ్ అసిస్టెంట్ కె.కె.ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

ఠాగూర్ గ్రంథాలయంలో...

గవర్నర్‌పేట ఎంజి రోడ్‌లోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ ఉమ్మడి కృష్ణాజిల్లా సంస్థ చైర్‌పర్సన్ తిప్పురమల్లి జమల పూర్ణమ్మ హాజరయ్యారు. నామన సత్యరాజ్య లక్ష్మి ధ్యానం తరగతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి, సిబ్బంది వై.ధనలక్ష్మి, జే.శంకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, చిత్రంలో జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు

మొదటిపేజీ తరువాయి

ట్రాఫిక్ నరకం

అల్లాడిపోయారు. నగరంలోని జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారుల్లో కిలోమీటర్ల పొడవున వాహనాలు నిలిచిపోయాయి. ఎటు చూసినా, ఎటు వెళ్లినా ట్రాఫిక్ ఆగిపోయిన పరిస్థితి నెలకొంది. నగరంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి పెద్దఎత్తున సందర్శకులు రావడం, విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడంతో వేలాది మంది విద్యార్థులు తమ స్వగ్రామాలకు బయలుదేరడం, బంధువుల ఊళ్లకు వెళ్లడం వంటి కారణాలతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. సాయంత్రం ఐదు నుంచి రాత్రి 9 గంటల వరకూ ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రధానంగా రామవరప్పాడు నుంచి బెంజిసర్కిల్, స్క్యూబ్రిడ్జి, వారధి హైవే, అలాగే నేషనల్ హైవే 65 గొల్లపూడి- భవానీపురం దగ్గర నుంచి స్వాతి థియేటర్ వరకు, దుర్గగుడి పరిసర ప్రాంతాలు, ఫ్లైఓవర్, రాజీవ్‌గాంధీ పార్కు, రైల్వే అండర్ బ్రిడ్జి, పిఎన్ బస్‌స్టేషన్ సెంటర్, సత్యం హోటల్ సెంటర్, కృష్ణలంక ఫైర్‌స్టేషన్ సబ్‌వే, కృష్ణలంక హైవే...ఇలా దాదాపు అన్ని ప్రధాన కూడళ్ల వద్దా వాహనాలతో రహదారులు నిండిపోయాయి. ఈ ప్రభావంతో ఎంజి రోడ్, కారల్‌మార్క్స్ రోడ్, సాంబమూర్తి రోడ్డు, సింగ్‌నగర్ ఫ్లైఓవర్, నున్న తదితర ప్రాంతాల్లోనూ పడి ఆయాచోట్ల కూడా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసు సిబ్బంది మొత్తం దసరా ఉత్సవాలపై కేంద్రీకరించడంతో ట్రాఫిక్‌ను నియంత్రించలేక పోలీసులు చేతులెత్తేశారు. కనుచూపు మేరలో పోలీసులు లేకపోవడతో గంటల తరబడి ఆగిపోయిన వాహనాలతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. పలు సెంటర్లలో వాహనదారులే రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమంగా క్రమబద్ధీకరించుకుని చక్రబంధం నుండి బయటపడ్డారు.

కిక్కిరిసిన ఆర్‌టిసి బస్టాండ్

ప్రయాణికులతో స్థానిక పిఎన్ బస్టేషన్ కిక్కిరిసిపోయింది. బస్‌స్టేషన్, దాని పరిసర ప్రాంతాలు మొత్తం ప్రయాణీకులు, ఆర్‌టిసి సర్వీసులతో నిండిపోయాయి. విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వడం, దసరా ఉత్సవాలకు ఆయా ప్రాంతాల నుంచి సందర్శకులు రావడంతో బస్‌స్టేషన్ నిండిపోయింది. ప్లాట్‌ఫారాలు ప్రయాణీకులతో కిటకిటలాడాయి. బుధవారం ఒక్కరోజే సుమారు 45 వేల మందికిపైగా విద్యార్థులు బస్టాండ్‌కు వచ్చినట్లు ఆర్‌టిసి ఉన్నతాధికారులు అంచనా వేశారు. ఇతర ప్రయాణీకులు కూడా వేలాది మంది తరలివచ్చారు. దీంతో బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండక తప్పలేదు. విజయవాడ నుంచి రాయలసీమ, ఉత్తరాంధ్ర, ఇతర కోస్తా జిల్లాలకు వెళ్లాల్సిన విద్యార్థులు బస్‌స్టేషన్లోనే పడిగాపులు పడ్డారు. రాయలసీమ జిల్లాలకు వెళ్లాల్సిన విద్యార్థులు మధ్యాహ్నం బస్‌స్టేషన్‌కు వస్తే రాత్రి వరకు అక్కడే గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది.

92 బస్సులు ఏర్పాటు

ఆర్‌టిసి వారు బుధవారం 92 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. రాయలసీమ జిల్లాలకు 34, ఉత్తరాంధ్ర జిల్లాలకు 30, ఇతర ప్రాతాలకు మరో 30 సర్వీసులను ఏర్పాటు చేసినట్లు పిఎన్ బస్‌స్టేషన్ డిప్యూటీ సిటిఎం బషీర్ అహ్మద్ ప్రజాశక్తికి తెలిపారు. ప్రత్యేక సర్వీసుల్లో కూడా సాధారణ టికెట్ ఛార్జీలు మాత్రమే వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా మరిన్ని సర్వీసులను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

సిపిఎం మాజీ సర్పంచ్ నరసింహారావుకు నివాళి

ఆ గ్రామ సర్పంచ్‌గా పనిచేశారంటేనే ఆయన ప్రజల హృదయాల్లో ఎంతగా ఉన్నారో అర్థమవుతుందని పేర్కొన్నారు. ఆయన ప్రోత్సాహంతోనే తాను పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చానని గుర్తుచేసుకున్నారు. నరసింహారావు మృతికి మురళీకృష్ణ తీవ్ర సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు సంతాపం

నరసింహారావు మృతికి సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ తరపున కార్యదర్శి వై.నరసింహారావు సంతాపం తెలిపారు. అలాగే జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, మాదల వెంకటేశ్వరావు, ఆర్‌సిపి రెడ్డి, మండల కన్వీనర్ ఒ.గంగాధర ప్రసాద్ తదితరులు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

మతోన్మాద బిజెపిని సాగనంపాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం ఒత్తిడితో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలతో ప్రజలపై విపరీతమైన భారాలు పడుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ ప్రైవేటీకరణ విధానాలను అవలంభిస్తోందన్నారు. మైనారిటీలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. భారత రాజ్యాంగంపైనా దాడి జరుగుతోందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని తనకు వ్యతిరేకంగా ఉన్న విపక్ష రాజకీయ నేతలను, రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. మనువాద సిద్ధాంతాలను ప్రజలపై రుద్దుతోందని విమర్శించారు. బిజెపికి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం, టిడిపి, జనసేన పార్టీలు దాసోహమంటున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై అనేక భారాలు మోపుతోందన్నారు. విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్ను, చెత్త పన్ను అనేక రూపాల్లో భారాలు వేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరిచ్చి పంటలను కాపాడండి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు డిమాండ్

కృష్ణాజిల్లాలో 90 శాతానికిపైగా భూముల్లో వరి సాగైందని, ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో వరి చేలు పొట్ట, పాలు పోసుకునే దశలో ఉన్నాయని, ఈసమయంలో తగినంత నీరు లేకపోతే గింజ పాలు పోసుకోక దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉన్నదని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా సాగునీటి కొరత లేదని కలెక్టర్ చెబుతున్నారని, కానీ అనేక ప్రాంతాల్లో వరి చేలు నీరు లేక నెర్రెలిచ్చి, ఎండిపోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టిసీమ, పులిచింతల నుండి ప్రతిరోజు అదనంగా 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఏ కాల్వకు ఎప్పుడు నీరు వదులుతున్నారో రైతులకు తెలిసేవిధంగా సమాచారాన్ని అందించాలని, కాల్వల శివారు భూములకూ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని మండలాల్లో విద్యుత్ బోర్లపై ఆధారపడి వ్యవసాయం సాగవుతోందని, అందువల్ల బోర్లకు రెండు గంటలపాటు అదనంగా విద్యుత్ సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.

పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం వద్ద రోడ్లపై తిరిగే పశువులు ప్లాస్టిక్ వ్యర్థాలను తిని కడుపు నొప్పితో తీవ్రంగా ఇబ్బందిపడటంతో జనసేన నాయకుడు డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) పశువైద్యులచే శస్త్ర చికిత్స చేయించారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం వద్ద ఈ మేరకు పశువుకు వైద్యం చేయించారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ పశువులు రోడ్ల మీదకు రావడం వల్ల ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. పశువులు రోడ్ల మీద ఉన్న వ్యర్థలను తినడం, వాహనాలు ఢీ కోనడం వల్ల అవి గాయపడడమే కాకుండా అనారోగ్యల పాలవుతున్నాయన్నారు. పశువులు రోడ్ల మీదకు రాకుండా అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు.

అభివృద్ధిపథంలో ఈదులమద్దాలి : సర్పంచ్

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని ఈదుల మద్దాలి గ్రామపంచాయతీ అభివద్ధిలో భాగంగా సర్పంచి వంగర హిమబిందు విష్ణు కుమారి బాధ్యతలు స్వీకరించి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామంలో చేసిన ప్రగతి గురించి వివరించారు. ఈదుల మద్దాలి పంచాయతీ పై పామర్రు శాసనసభ్యులు కైలా అనిల్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ చూపించారని అన్నారు. గ్రామంలో జగనన్న కాలనీ ఇళ్ల లేని నిరుపేదలకు స్థలాలు 123 మందికి, ఇళ్ల స్థలాలు మెరకలు చేసేందుకు రూ 12 లక్షల రూపాయలుతో 60 మంది లబ్యదారులు ఇంటి నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు. ఎంపీపీ నిధులతో 3 లక్షల 50 వేలతో తాగు నీరు మోటరు, 1,80,000 రూపాయలతో వీధి దీపాలు త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా ఈదుల మద్దాలి గ్రామం నుండి చీపూడి గ్రామం వెళ్ళు రోడ్డు సిమెంట్ రోడ్లు నిర్మాణానికి ప్రణాళిక తయారు చేసినట్లు సర్పంచి తెలిపారు

రెండు రోజుల్లో సాగునీరు వదలకుంటే పంట పొలాల్లోనే దీక్ష : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రెండు రోజుల్లో సాగునీరు పూర్తిస్థాయిలో విడుదల చేయకుంటే ఎండిపోయిన పంట పొలాల్లోనే దీక్ష చేస్తానని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రభుత్వానికి అల్టి మేటం ఇచ్చారు. బుధవారం నాగాయలంక మండలం చర్లపల్లి గ్రామంలో పంట భూములను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండిపోయి నెరలు కొట్టిన భూములను చూసి బుద్ధ ప్రసాద్ తీవ్ర ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాగునీటి ఎద్దడి లేదని ప్రకటించిన జిల్లా కలెక్టర్ రెండు రోజులలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చివరి భూములకు సాగునీరు ఇవ్వకపోతే సరళగొంది గ్రామంలో ఎండిపోయిన పొలాల నుండే ఉద్యమం మొదలు పెడతామని బుద్ధ ప్రసాద్ అన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేవారని నేడు ఏఈ డి ఈ లు కూడా కనిపించడం మానేశారు అన్నారు. 2000 క్యూసెక్కుల నీరు ఇవ్వాల్సిన ప్రభుత్వం అరాకొరగా కేవలం 500 క్యూసెక్కుల నీరు మాత్రమే వదులుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, అవనిగడ్డ నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు బావిరెడ్డి వెంకటేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

రైతు గోవిందరాజులను ఓదారుస్తున్న బుద్ధ ప్రసాద్

25న రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కలెక్టరేట్ : ఈ నెల 25 వ తేదీన ఉయ్యూరులో జరిగే ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం పదవ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని సంఘ జిల్లా గౌరవ అద్యక్షులు వాకా రామచంద్ర రావు గీతా కార్మికులకు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక జ్యోతిరావు పులే విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో రామచంద్రరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం నుండి కల్లుగీత కార్మికులకు ఎటువంటి రక్షణ లేకపోవటంతో వత్తి కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి కల్లుగీత కార్మిక సంఘాన్ని బలపరచి ముందుకు తీసుకు వెళ్ళుటకు, నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేసుకుని, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుటకు ఈ నెల 25వ తేదీన ఉయ్యూరు నాగళ్ళ రాజేశ్వరమ్మ ,జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కష్ణాజిల్లా 10వ మహా సభలకు ఎక్కువ మంది గీత కార్మికులు హజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహాసభ బ్రొచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పామార్తి వెంకటేశ్వరావు, పరసా శ్రీను,యార్లగడ్డ శ్రీనివాసరావు, ఏకుల స్వాములు, మురాల రామారావు, ఇనుముల ఎలేసు,అరేపల్లి ప్రభు దాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

రావూరి భరద్వాజకు ఘన నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : జ్ఞాన పీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ 10వ వర్ధంతి సభ సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన ఈ సభకు సాహితీ స్రవంతి కార్యదర్శి గునుకుల మాల్యాద్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లంకా సురేంద్ర మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి, పెద్దగా చదువు కోలేక పోయినా స్వయం కషితో ఎదిగి జ్ఞాన పీఠ్ అవార్డు సాధించిన భరద్వాజ ఆంధ్రులకు గర్వకారణ మన్నారు. ఈ సందర్భంగా డైట్ కళాశాల(అంగలూరు)విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం.వి.జి. ఆంజనేయులు భరద్వాజ చిత్ర పటానికి పూమాల వేసి నివాళులర్పించారు. ఈకార్య క్రమం లో సంఘ కోశాధికారి వై. కోటేశ్వరరావు ఏయన్నార్ కళాశాల విశ్రాంత చరిత్ర విభాగాధిపతి కోగంటి గాంధీ బాబు, సాహిత్యాభి మానులు డి. వెంకట నరసయ్య, అవిరినేని వెంకటేశ్వర రావు, చోడవరపు రూప,జియం. పీటర్ తదితరులు పాల్గొన్నారు.

2న బస్సు యాత్రను విజయవంతం చేయాలి : ఎంపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ రెండవ తేదీన అవనిగడ్డకు రానున్న సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం అవనిగడ్డ లోని వైసిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ వాదాల్లో ఉన్న నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టో ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలు 98 శాతం నెరవేర్చారని తెలిపారు. మాజీ మంత్రి వేర్ని వెంకటరామయ్య(నాని), ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు చిల్లపల్లి మోహన్ రావు ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-కోడూరు : రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, రైతంగం సాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. బుధవారం కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తీర ప్రాంత గ్రామాలైన బసవానిపాలెం, ఊట గుండం గ్రామాల్లో సాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న రైతుల పొలాలను అక్కడ రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 4000 ఎకరాలకు పైగా సాగు చేసే రైతులు గత నాలుగున్నర సంవత్సరాల గా పంట వేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. పిట్టలంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు ఆనందరావు, దేవనబోయన వెంకటేశ్వరరావు, తెలుగు యువత మాజీ అధ్యక్షులు బడే గాంధీ, మాజీ తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి పరిశె నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని లంకపల్లి పీఏసీఎస్ సభ్యునిగా ఉన్న లంకపల్లి గ్రామానికి చెందిన ఉండ్రకొండ కోటేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబానికి రూ.10 వేల నగదును పీఏసీఎస్ ఆధ్వర్యంలో అందజేశారు. పీఏసీఎస్ చైర్ పర్సన్ గల్లా గిరీష్, కార్యదర్శి పామర్తి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం స్తానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి మహెూత్సవాలు నాల్గవ రోజు బుధవారం నేత్రపర్వంగా జరిగాయి. శ్రీ పార్వతీ దేవికి, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవికి సహస్రనామ కుంకుమార్చనలు, స్వామివారికి అభిషేకాలు జరిగాయి. ఉదయం నిర్వహించిన లక్ష్మీ కుబేర అర్చనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాత్రి శ్రీ పార్వతీ దేవిని శ్రీ మహాలక్ష్మిదేవిగా, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవిని శ్రీ ధనలక్ష్మి దేవిగా అలంకరించారు. ఓలేటి అరుణ, సత్య ఆధ్వర్యంలో శ్రీనివాస భజన మండలి సభ్యులు ఆలపించిన పురంధర దాసు, అన్నమాచార్య కీర్తనలు భక్తులను ఆధ్యాత్మిక సంద్రంలో ఓలలాడించాయి. మాజీ పార్లమెంట్ సభ్యుడు కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) పార్వతీదేవి, కన్యకా పరమేశ్వరి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు మామిడి మురళీకష్ణ, కార్యదర్శి మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ఉపాధ్యక్షుడు సామా వెంకట లక్ష్మీ కాంతారావు, సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవ రావు, కోశాధికారి ఉడత్తు శ్రీనివాసరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో దసరా శరన్నవరాత్రులలో భాగంగా బుధవారం శ్రీ అమ్మవారు శ్రీ కాశీ అన్నపూర్ణా దేవిగా అలంకరణ రూపములో భక్తులకు దర్శనం ఇచ్చారు. బుధవారం ఉదయం శ్రీ అమ్మవారికి అభిషేకం అనంతరం నిత్యార్చన, సహస్ర కుంకుమార్చన,,సమస్త వ్యవసాయాభివద్ధికి, వ్యాపారాభివద్ధికి మేధా దక్షిణామూర్తి, సుదర్శన పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శేషం వీర వెంకట కష్ణ మూర్తి, సభ్యులు పామర్తి వెంకట స్వామి , వల్లూరు వెంకట రావు, బాడిగ లీలా సౌజన్య , నారేపాలెం వెంకట నిర్మల గారు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. దేవదాయ ధర్మదాయ శాఖ, ఉప కమిషనర్ యం. విజయరాజు దంపతులు బుధ వారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ శేషం వీర వెంకట కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో...

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : దసరా శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వరోజు బుధవారం శ్రీమహాలక్ష్మీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మల్లవల్లిలో చిన్నాల ప్రసాద్ దంపతులు, అక్కినేని విష్ణువర్ధనరావు దంపతులు శ్రీలక్ష్మీదేవికి సహస్రనామ కుంకుమార్చన ప్రత్యేక పూజ నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన పూజలో గ్రామంలోని మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు యనమదల వెంకయ్యారావు, అక్కినేని మాణిక్యాలరావు గురుస్వామి, పోలవరపు బాపయ్య తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. వీరవల్లిలో ఆలయకమిటీ సభ్యులు రావి ఈశ్వర్, కోడెబోయిన బాబి ఆధ్వర్యంలో అర్చకులు శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు. కొత్తపల్లిలో శ్రీమహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారికి 2లక్షల రూపాయల కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు చల్లపల్లిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపం ప్రాంగణంలో ఉన్న ఆలయంలో ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారిని నగదుతో శ్రీమహాలక్ష్మిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లిపర మధు, అన్నవరపు పాండురంగారావు, పెద్దలు వరదా హరిగోపాల్ పర్యవేక్షణలో వేద పండితులచే అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి భగవద్గీత పారాయణం, యాగాది క్రతువులు నిర్వహించారు.

ప్రజాశక్తి-గుడివాడ : విజయదశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు 3వ రోజు బుధవారం అమ్మవారు పలు దేవలయాలలో వివిధ రూపలలో దర్శనమించారు స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానముఃలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవాలల్లో భాగంగా అమ్మవారు శ్రీ ధనల్క్ష్మీ అవతారంలో దర్శినమిచ్చారు. దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ చందరాల హరిరాంబాబు, కార్యనిర్వహాణాధికారి షణ్యగం నటరాజన్, కమిటీ సభ్యుల నేతృత్వంలో అమ్మవార్కి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకరస్వామి వారి దేవస్థానములో శ్రీగాయత్రిదేవిగా భక్తులకు దర్శినమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ పంచకర్ల వెంకట్, సభ్యులు, షణ్యగం నటరాజన్ పాల్గొన్నారు. అలాగే గుడివాడలో వేంచేసయున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవలల్లో భాగంగా గజలక్ష్మీ అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మ వార్కి విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అభివృద్ధి కమిటి చైర్యాన్ దుడ్డు చిన్నా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు),ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌విఎల్‌లో ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ఎస్ వి ఎల్ క్రాంతి జూనియర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ దుట్ట ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నత్య రూపకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

175 స్థానాల్లోనూ కాంగ్రెస్ పోటీ : రుద్రరాజు

ప్రజాశక్తి-నందిగామ: రాష్ట్రంలో 175 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. బుధవారం నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకీ ప్రజాదరణ పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మాజీ రిటైర్డ్ ఉద్యోగి, అంబారుపేట గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు ఐలపోగు భాస్కరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాలేటి సతీష్, బొబ్బిలపాటి గోపాలకృష్ణ, సాయి రేపాల రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాల కోసం ఎఐ డ్రైవ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఇంటెంట్ డ్రివెన్ జాతీయ స్థాయి కంపెనీ ప్రొఫెషనల్ రిక్రూట్ చేసుకునేందుకుగాను ఎఐ డ్రైవ్‌ను నిర్వహిస్తుందని సంస్థ హెచ్‌ఆర్ ప్రతినిధి ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సంస్థల మధ్య కస్టమర్ పరిస్కారాలను, కాంటాక్ట్ సెంటర్ సర్వీస్‌లను ఈసంస్థ అందిస్తుందని తెలిపారు. ప్రస్తుతం బెంగుళూరు, హైదరాబాద్ కేంద్రాలుగా రిక్రూట్ చేసిందని అయితే టైర్ -2 నగరాలైన విజయవాడ, గుంటూరు, విశాఖ లక్ష్యంగా ప్రొఫెషనల్స్‌ను రిక్రూట్ చేస్తున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలకు ఎఐ డ్రైవ్ ఇంటెంట్ డ్రివెన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

రఘునందన్ కవితలు రికార్డింగ్

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, ఎన్టీ ఆర్ జిల్లా అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి రేపాక రఘునందన్ రచించిన కవితలను ఆకాశవాణి విజయవాడ కేంద్రం వారు ఈ నెల 20వ తేదీ శుక్రవారం రికార్డు చేయనున్నారు. నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవం సందర్భంగా వాటిని ప్రసారం చేస్తారని, గతంలో కూడా వివిధ సందర్భాలలో తాను రచించిన కవితలు, కథలు, వ్యాసాలు ఆకాశవాణిలో ప్రసారం అయ్యాయనీ రఘునందన్ బుధవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా తిరువూరు సాహితీ మిత్రులు రఘునందన్ కు అభినందనలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఎస్జీఎస్ కళాశాలలో బుధవారం 1986-89 డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. 34 సంవత్సరాల తర్వాత మరల కలుసుకోవడం సంతోషదాయకం అని ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన విశ్రాంత గురువులైన విజయలక్ష్మి, ఓంకార్, సత్యనారాయణ, శశిధర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యానాల గోపీచంద్. బచ్చులకూర పుష్ప రాజ్, ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్ టెన్నిస్‌లో తమిళనాడు హవా

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న 18వ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో బాలికల డబుల్స్ విభాగంలోనూ తమిళనాడు క్రీడాకారులు తమ హవాను కొనసాగించారు. బుధవారం జరిగిన బాలికల డబుల్స్‌లో తమిళనాడు చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. తమిళనాడు బాలికల ద్వయం సాధన, నరుముగ్గై 3-1 సెట్ల తేడాతో మహారాష్ట్రకు చెందిన ఆయుష, రితిక జంటపై విజయం సాధించారు. తొలుత రెండు జట్లు గెలుపు కోసం హోరాహోరీగా తలపడినప్పటికీ, చివరకు తమిళనాడు క్రీడాకారులనే విజయం వరించింది. అంతుముందు జరిగిన సెమీ ఫైనల్స్‌లో తమిళనాడుకు చెందిన సాధన, నరుముగ్గై జంట, తమ రాష్ట్రానికే చెందిన ఎస్‌వి శమిత, యాజిని పై 3-0 సెట్లతో గెలుపొంది ఫైనల్స్‌కు చేరగా, మరో సెమీస్‌లో మహారాష్ట్రకు చెందిన ఆయుశ, రితిక ద్వయం, జమ్మూ కాశ్మీర్‌కు చెందిన సిదాని, శ్రీమాయ్‌పై 3-0తో గెలుపొంది ఫైనల్స్‌కు చేరారు. కాగా, నాలుగు రోజులుగా జరుగుతున్న సాఫ్ట్ టెన్నిస్ జాతీయస్థాయి పోటీలు గురువారంతో ముగియనున్నాయి. అనంతరం జరిగే కార్యక్రమంలో అతిధులు విజేతలకు బహుమతులను అందజేయనున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక కష్ణలంక 22వ డివిజన్లో రూ. 23.10 లక్షల అంచనా విలువతో చేపడుతున్న సైడ్ డ్రైన్లు, మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకృష్ణలంక 22వ డివిజన్‌లో రూ.23.10 లక్షల అంచనా విలువ కల్గిన ప్రభుత్వం, విఎంసి జనరల్ నిధులతో సైడ్ డ్రైన్లు, మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ పనులను సత్వరమే పూర్తి చేయడానికి అధికారులు పలు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఇఇ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: బాల్య వివాహాలను రూపుమాపడంతో పాటు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ హెడ్ రవికాంత్ తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము నిర్వహించే బాల్య వివాహాలు రూపుమాపుతామనే ప్రతిజ్ఞకు ప్రజల వద్ద నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. వివిద ప్రాంతాలలో నిర్వహించే కార్యక్రమాలకు ఆయా స్థానిక సంస్థల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈసందర్భంగా బాల్య వివాహాల నుండి బయట పడిన మహిళలుచే కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి ప్రతి ఒక్కరినీ చైతన్య పరుస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు అనేవి యుగయుగాలుగా మన సమాజంలో పెనవేసుకుని ఉన్నాయన్నారు. ఇది నేరం అయినప్పటికీ వీటిని నివారించుట జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాము నిర్వహిస్తున్న ఈప్రచార ఉద్యమానికి అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న సిపి

స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 21న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 21న నిర్వహించబోయే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం నగర పోలీస్ కమీషనర్ (సి.పి) కాంతి రాణా టాటా మునిసిపల్ స్టేడియంలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి వివిఐపిలు, విఐపిలు హాజరుకానున్నందున స్టేడియంలో కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సి.పి ఆదేశించారు. స్టేడియం పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం పోలీస్ పరేడ్ ను పర్యవేక్షించి తగిన సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి విశాల్ గున్ని, ఏఐజి ఎం.రవీంద్ర బాబు, ట్రాఫిక్ ఏడిసిపి ప్రసాద్, సిఏఆర్ ఏసిపి చెంచిరెడ్డి, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.